# అభివృద్ధి పథంలో ఆదిలాబాద్

- నియోజకవర్గంలో రూ. 5 వేల కోట్లతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు
- చనాక, కొరాట ప్రాజెక్టు ద్వారా సాగునీరు
- ఐటీ టవర్‌తో యువతకు ఉపాధి
- అందుబాటులోకి అగ్రికల్చర్, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలు



ఆదిలాబాద్ ఐటీ కంపెనీలో ఉద్యోగులు

## పదేళ్లలో గణనీయ మార్పు



ఆదిలాబాద్, నవంబరు 15 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి రాష్ట్రంలో ఆదిలాబాద్ నియోజకవర్గంలో సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడేవారు. మహారాష్ట్ర సరిహద్దులో జైనథ్ మండలం కొరాట వద్ద ప్రభుత్వం రూ.1227 కోట్లతో చనాక, కొరాట ప్రాజెక్టును నిర్మిస్తున్నది. దీంతో 51 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. ప్రాజెక్టుకు సంబంధించిన బరాజ్, కాలువలు, పంప్‌హౌస్ పనులు పూర్తికాగా, అధికారు లు ట్రయల్ రన్ కూడా విజయవంతంగా నిర్వహించారు. నియోజకవర్గంలో మిషన్ కాకతీయ లో భాగంగా నిర్మించిన చెరువుల ఫలితంగా రైతు లు రెండు పంటలు సాగు చేస్తున్నారు. చెక్‌డ్యాం ల నిర్మాణంతో భూగర్భజల మట్టి గణనీయంగా పెరిగింది.

### బాధితులకు వైద్యసాయం

అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు దవాఖానల్లో చికిత్స చేయించుకున్న పేదలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిలో భాగంగా ఆర్థిక చేయూతను అందిస్తున్నది. ఆదిలాబాద్ నియోజకవర్గంలో తొమ్మిదేళ్లుగా 1121 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.5.75 కోట్ల రూపాయలను సీఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా పంపిణీ చేసింది. నియోజకవర్గంలో మిషన్ కాకతీయలో భాగంగా చెరువుల మరమ్మతులకు రూ. 19 కోట్లను ప్రభుత్వం మంజూరుచేసింది.

### ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట

జిల్లా కేంద్రంలోని రిమ్స్‌తో పాటు పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందుతున్నాయి. ఆరోగ్య సమస్యలతో వచ్చేవారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడానికి ప్రభుత్వం టీ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. 57 రకాల పరీక్షలు చేస్తున్నారు. రూ.150 కోట్లతో సూపర్ స్పెషాలిటీ దవాఖానను నిర్మించారు. కార్డియాలజీ, న్యూరో, యూరాలజీ, సర్జికల్ అంకాలజీ, పీడియాట్రిక్ సేవలు అందుబాటులో ఉన్నాయి. పేదలకు ఉచితం గా కీళ్ల మార్పిడి చికిత్స చేస్తున్నారు. రూ.1.56 కోట్లతో బేల పీహెచ్‌సీలో బిల్డింగ్ నిర్మాణం ప్రా రంభం కాగా, రూ.20 లక్షల చొప్పున 6 సబ్ సెం టర్ల నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరయ్యాయి.

### విద్యారంగంలో ప్రగతి

నియోజకవర్గానికి ప్రభుత్వం అగ్రికల్చర్, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలను మంజూరు చేసింది. మన ఊరు– మనబడి, మనబస్తీ– మన బడి కార్యక్రమం ద్వారా రూ.20కోట్ల నిధులతో మొదటి విడుతలో ఆదిలాబాద్ నియోజక వర్గంలో 78 స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించారు. పేద విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం చదువులు అందించడానికి బేలలో బీసీ బాలుర గురుకులం ప్రారంభించారు. రూ.120 కోట్లతో 4 మైనార్టీ, రెండు బీసీ గురుకుల హాస్టళ్లను నిర్మించారు. జిల్లా కేంద్రంలో రూ.40కోట్లతో నిరుద్యోగ యువకులకు ఉపాధి కోసం ఐటీ టవర్ కోసం భూమిని కేటాయించారు. జైనథ్‌లో రూ.3. 58 కోట్లతో మినీ స్టేడియం ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు.

### మెరుగైన రవాణా సౌకర్యం

నియోజకవర్గంలో గతంలో రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా ఉండేది. రూ.వెయ్యి కోట్లను ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపర్చడానికి వెచ్చించారు. రూ. 45 కోట్లతో ఆదిలాబాద్ నుంచి బేల వరకు నిర్మించిన రెండు వరుసల రహదారి ప్రజల కు ఎంతో ఉపయోగపడుతున్నది. ఆదిలాబాద్ ప ట్టణంలో రూ.63.29 కోట్లతో రోడ్ల విస్తరణ పనులు, సీసీరోడ్లు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పనుల కోసం కేటాయించారు. ఆదిలాబాద్ నుంచి కెరమెరి రోడ్డు రహదారిపై రూ.10 కోట్ల తో మూడు వంతెనలు నిర్మించారు. జామిని నుంచి పెన్‌గంగ రోడ్డును వెడల్పు చేయడానికి రూ.10 కోట్లు కేటాయించారు. బేల, ఆదిలాబాద్ పట్టణంలో రోడ్ల మరమ్మతులు, వెడల్పు కోసం రూ.4.30కోట్ల మంజూరు చేశారు. పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జీల కోసం రూ.87.20 కోట్లతో పనులు నడుస్తున్నాయి.

### యువతకు ఉపాధి

జిల్లాలో రెండు ఐటీ కంపెనీలు ఉండగా 230 మంది ఉద్యోగాలు చేస్తున్నారు. ప్రభుత్వం రూ.40 కోట్లతో మూడెకరాల్లో ఐటీ టవర్‌ను నిర్మిస్తున్నది. టవర్ నిర్మాణంతో ప్ర త్యక్షంగా, పరోక్షంగా 2 వేల మందికి ఉపాధి లభిస్తుంది.

### కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్

పేదింటి ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయి. నియోజకవర్గంలోని ఆదిలాబాద్ అర్బన్, ఆదిలాబాద్ రూరల్, మావల, జైనథ్, బేల మండలాల్లోని 11,971 మందికి ఈ పథకం వల్ల ప్రయోజనం చేకూరింది. ఇందుకోసం రూ. 12.11 కోట్లు మంజూరు చేసింది.

### మున్సిపాలిటీ పరిధిలో..

ఆదిలాబాద్ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు గతంలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడేవారు. తొమ్మిదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు సౌకర్యవంతంగా మారాయి. పట్టణ సుందరీకరణ పనులు, జంక్షన్ల అభివృద్ధి, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు, ఎల్ఈడీ బల్బుల కోసం రూ.11.68కోట్ల మంజూరు చేశారు. పట్టణ ప్రగతిలో భాగంగా రూ.21కోట్లతో అన్ని వార్డుల్లో బీటీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. ఎంజీఎఫ్, పట్టణ ప్రగతి నిధులతో కమాండ్ కంట్రోల్ సెంటర్, హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, డ్రైవేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్, ఇతర అధికారి భవన నిర్మాణల కోసం రూ.5.13 కోట్లు మంజూరు చేశారు. అలాగే రూ.25.53 కోట్లతో అన్ని వార్డుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణం కోసం కేటాయించారు. బంగారిగూడలో డంప్ యార్డు నిర్మాణం కోసం రూ.81 లక్షలు కేటాయించారు. పట్టణంలోని పలు వార్డుల్లో రూ.2.4 కోట్లతో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశారు. హరితహారం పార్కుల ఏర్పాటుకు రూ.11.30 కోట్ల నిధులు మంజూరు చేశారు. శానిటేషన్ కోసం ఆటో, ట్రాక్టర్స్ రూ.8.74కోట్లు కేటాయించారు. ఇండోర్ స్టేడియం, ఐపీ స్టేడియం అభివృద్ధి, డైట్‌గ్రౌండ్ రూ.2.20 కోట్లతో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేశారు. పలుకాలనీల్లో రూ.4.13కోట్లతో వైకుంఠ ధామాల అభివృద్ధి, రూ.1.53కోట్లతో నీటి సరఫరా పనులు, రూ.8.18కోట్ల నర్సరీల అభివృద్ధి, అప్రోచ్‌రోడ్లు ఇతర పనులు పూర్తిచేశారు.

### దళితులు సంక్షేమానికి పెద్దపీట

ఆదిలాబాద్ నియోజకవర్గంలో దళితబస్తీలో భాగంగా 864 వ్యవసాయ ఆధారిత దళిత కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికీ మూడెకరాల చొప్పున 2229 ఎకరాల భూమిని ఉచితంగా పంపిణీ చేసింది. ఇందుకోసం ప్రభుత్వం రూ. 97 కోట్లు ఖర్చు చేసింది. దళితబంధు పథకంలో భాగంగా నియోజకవర్గంలోని 100 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ రూ. 10 చొప్పున రూ.10 కోట్లను ప్రభుత్వం అందజేసింది. బీసీ, మైనార్టీలకు రూ. 1 లక్ష సాయాన్ని ప్రభుత్వం పంపిణీ చేసింది.

### అభాగ్యులకు అండగా ఆసరా

ఉమ్మడి రాష్ట్రంలో వృద్ధులకు నామ్‌కేవాస్తేగా పింఛన్లు ఇచ్చేవారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ఆసరా పింఛన్ల పథకం అమలు చేస్తుండడంతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత, బీడీ కార్మికులు, ఇతరులకు ప్రయోజనం చేకూరుతున్నది. నియోజకవర్గంలోని ఆదిలాబాద్ అర్బన్, రూరల్, మావల, జైనథ్, బేల మండలాల్లో 27,430 మంది పింఛన్ల లబ్ధిదారులు ఉన్నారు. వీరికి ప్రభుత్వం ప్రతి నెలా రూ.5.80 కోట్లను మంజూరు చేస్తున్నది.



ఆదిలాబాద్ జ్యోతిబాపూలే జూనియర్ కళాశాల

### తొమ్మి దినరేండ్లలో గణనీయ ప్రగతి

*ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు ఆదిలాబాద్ జిల్లాను చిన్నచూపు చూశారు. ఫలితంగా నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారు. కేవలం పట్టణాలకే పరిమితమైన ఐటీ రంగం ఆదిలాబాద్‌కు విస్తరించింది. రూ.40 కోట్లతో ఐటీ టవర్ సిద్ధమవుతున్నది. గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి తొమ్మిదేళ్లలో జరిగింది. ముఖ్య మంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయి. మహారాష్ట్రలో నివసిస్తున్న సరిహద్దు ప్రాంతాల ప్రజలు తమను తెలంగాణలో విలీనం చే యాలని కోరుతున్నారు. ఉపాధి కోసం వలసలు పోవడం లేదు.*

**-జోగు రామన్న, ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి**



చనాక- కొరాట ప్రాజెక్టు ట్రయల్ రన్



ఆదిలాబాద్ బేల రోడ్డు

## సక్సెస్ చేయండి..

*నేడు(గురువారం) ఆదిలాబాద్ డైట్ కళాశాల మైదానంలో నిర్వహించే 'ప్రజా ఆశీర్వాద యాత్ర'కు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారని, ఈ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న కోరారు. బుధవారం ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తొమ్మిదిన్నరేండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఉపయోగపడ్డాయని, వారి ఉపాధి మెరుగుపడిందని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో బీఆర్ఎస్ పథకాల లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. అన్ని మండలాల నుంచి ప్రజలు తండోపతండలుగా తరలిరావాలని కోరారు.*

# ప్రజానేత.. ప్రచార యాత్ర..

- నేడు ఆదిలాబాద్ జిల్లాకు గులాబీ బాస్ కేసీఆర్

*ఆదిలాబాద్, నవంబర్ 15(నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగం గా ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు(గురువారం) ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో నిర్వహిం చే 'ప్రజా ఆశీర్వాద యాత్ర'ల్లో పాల్గొంటారు. ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు ఆదిలాబాద్ జిల్లాకు చేరుకుంటారు. ఇక్క డ స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్నకు మద్దతు గా నిర్వహించనున్న సభలో పాల్గొంటారు. అ నంతరం బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ మండల కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతారు. అక్కడ స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్‌కు మద్దతుగా నిర్వహించే ప్రచార సభలో పాల్గొని ప్రసంగిస్తారు. సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా అభ్యర్థులతో పాటు బీఆర్ఎస్ నాయకులు సర్వం సిద్ధం చేశారు. కాగా.. ఆదిలాబాద్ సభా ఏర్పాట్లను ఎమ్మెల్యే జోగు రామన్న, ఇచ్చోడ సభా ఏర్పాట్లను మాజీ ఎంపీ నగేశ్, అభ్యర్థి అనిల్ జాదవ్ పరిశీలించారు. ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి ఆదిలాబాద్ అర్బన్, ఆదిలాబాద్ రూరల్, మావల, బేల, జైనథ్ మండలాల నుంచి.. బోథ్ నియోజకవర్గంలో జరిగే సభకు బోథ్, ఇచ్చోడ, బజార్‌హత్నూర్, గుడిహత్నూర్, నేరడిగొండ, సిరికొండ, తాంసి, తలమడుగు, భీంపూర్ మండలాల నుంచి భారీ సంఖ్యలో జనం హాజరుకానున్నారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ కేంద్రాలు కటౌట్లు, హోర్డింగ్స్, ఫ్లెక్సీలమయం అయ్యాయి.*



బోథ్ సభాస్థలంలో ఏర్పాట్లు

## కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం

పదేండ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల తో ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారు, మూడో సారి కేసీఆర్ ముఖ్య మంత్రి కావడం ఖాయం.

**- అనిల్ జాదవ్. బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి**